జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

## ఖమ్మం

సోమవారం 28 అక్టోబర్ 2024



## నేడు క్యాంపు కార్యాలయంలో పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు

### వివరాలు వెల్లడించిన క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**




ఉమ్మడి ఖమ్మం జిల్లా ముద్దు బిడ్డ, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలను ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఈ నెల 28వ తేదీన సోమవారం (రేపు) నిర్వహించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు కేక్ కటింగ్ అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పొంగులేటి శీనన్న అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై పుట్టిన రోజు వేడుకలతో పాటు రక్తదాన శిబిరం, బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## పలు కుటుంబాలకు మంత్రి తుమ్మల పరామర్శ.

**సత్తుపల్లి అక్టోబర్27 ప్రజా జ్యోతి.**

పట్టణంలోని సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు ఇటీవల చేతికి గాయం కావడంతో విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి ఆయన ను పరామర్శించారు. ఆరోగ్య విషయమై పలు సూచనలు సలహాలు అందజేశారు. అదేవిధంగా కాకర్లపల్లి గ్రామానికి చెందిన కంచర్ల బాబురావు మంత్రి ఆప్తమిత్రుడు కావడంతో, కాలికి గాయం కాగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, పువ్వాళ్ళ ఉమా, కంచర్ల రమేష్, కొప్పుల నరేందర్ రెడ్డి, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి ,గ్రామ పెద్దలు ఉన్నారు.



## 4 కోట్ల 74 లక్షలతో యడవల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

### యడవల్లి గ్రామంలో 13 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు

### ముదిగొండ మండలంలో సి.ఆర్.ఆర్. నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి

6



## డి.ఎ ప్రకటించినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఉద్యోగుల కృతజ్ఞతలు

### ఖమ్మంలో ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసి కృత్ఙతలు తెలిపిన ఉద్యోగ జెఏసి నేతలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



క్లిష్టసమయంలో సైతం ఉద్యోగులపై మమకారంతో డి ఏ ప్రకటించినందుకు గాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కు ఉద్యోగ సంఘాల నేతలు కృత్ఙతలు తెలిపారు. ఆదివారం ఖమ్మం పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో ఉద్యోగ సంఘాల నేతలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి సత్కరించారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా ఉద్యోగుల గురించి ఆలోచించిన ప్రభుత్వం నిజంగా ఉద్యోగ పక్షపాతీ అని అన్నారు. ఆర్థిక మంత్రిగా ఉద్యోగుల బాగోగులు అలోచించి డి ఏ ప్రకటించడం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నది సాహసొపేపేత నిర్ణయమని నేతలు పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర జె ఏ సి అధ్యక్షులు మారం జగదీశ్వర్ సైతం హర్షం వ్యక్తం చేశారాన్నారు. అలాగే నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ దేవరకొండ సైదులు, %ు+ూ% టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీ ఎన్ జి ఓ ఎస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, గంగవరపు బాలకృష్ణ, కొమరగిరి దుర్గాప్రసాద్, తాల్లూరి శ్రీకాంత్, ఎర్రా రమేష్, ఆంజనేయులు, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, రుక్మారావు, శంకర్, అస్లాం, మట్టా శ్రీను, తదితరులు పాల్గొన్నారు...

### ఉద్యోగులంతా మా కుటుంబసభ్యులే

రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఉద్యోగి యోగక్షేమాలు చూడటం మా ప్రభుత్వ భాద్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులందరూ మా కుటుంబ సభ్యులని అన్నారు. కేవలం డి ఏ లే కాకుండా ప్రతీ సమస్యను పరిష్కరిస్తామన్నారు.

# కోటమైసమ్మ ఆలయం పై రాజకీయం చేస్తే సహించేది లేదు.

## ఉసిరికాయల పల్లి గ్రామస్తులు.

కారేపల్లి, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి: నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వ్యక్తిగత ప్రయోజనాన్ని ఆశిస్తూ కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని కోట మైసమ్మ ఆలయం పై రాజకీయం సహించేది లేదని ఉసిరికాయలపల్లి గ్రామస్తులు పలువురు అన్నారు. ఉసిరికాయల పల్లి గ్రామంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి మండలం, ఉసిరికాయలపల్లి లో గల శ్రీ కోట మైసమ్మ ఆలయం కోరుకున్న వారికి కొంగుబంగారంగా వెలసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాక సరిహద్దు నాలుగైదు జిల్లాల ప్రజలు ఆలయానికి దర్శనార్థం వస్తారన్నారు. ఆలయ నిర్వహణ అభివృద్ధి పట్ల భక్తులు పూర్తి నమ్మకం సంతృప్తిగా ఉన్న కారణంగానే ప్రతి సంవత్సరం (దసరా) విజయదశమి రోజున ఐదు రోజులపాటు పెద్ద జాతర జరుగుతుందని అన్నారు, లక్షలాది భక్తులు ఈ జాతరలో పాల్గొని వారి కోరికలను అమ్మవారికి విన్నవించుకుంటారు. అంతటి ప్రతిష్ఠాత్మకమైన దేవాలయంపై , ఈ ఆలయం యొక్క భూమిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ కొందరు వ్యక్తిగత ప్రయోజనం పొందడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ఆలయం పూర్తిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో, పూర్తి పర్యవేక్షణలో ఆలయ కార్య నిర్వహణ పనులు జరుగుతుంది. ఈ ఆలయానికి ఒక కార్యనిర్వాహణాధికారి అదేవిధంగా జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో అధికారులు ఉంటారన్నారు. ఈ ఆలయం 2008 సంవత్సరం నాటికి అప్పటి తాసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, విఆర్ఓ, రెవిన్యూ ల్యాండ్ సర్వేయర్ పర్యవేక్షణలో ఆనాటి సర్పంచ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వరంగల్, అసిస్టెంట్ కమిషనర్ ఖమ్మం, కార్యనిర్వాహణాధికారి గ్రామస్తుల సమక్షంలో ఆలయానికి సుమారు ఎనిమిది ఎకరాల భూమిని సరిహద్దులతో ప్రభుత్వానికి అప్పగించినట్లు తెలిపారు. ఇది పూర్తిగా పారదర్శకం. ఆనాటి నుండి ఈనాటి వరకు ఆలయం అన్ని విభాగాలలో అభివృద్ధి సాధిస్తూ ఉన్నది. నీటి సమస్య, విద్యుత్ సమస్య లను అధిగమిస్తూ అదేవిధంగా సదుపాయార్థం సత్రాలు, మూత్రశాలలు ఇతరతర సదుపాయాలని సమకూరుస్తూ ఆలయం



తెలంగాణలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆలయానికి సమకూరే ప్రతి ఆదాయం ఆదాయ వనరులన్నీ పూర్తిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలో, పర్యవేక్షణలో నిర్వహిస్తారని పేర్కొన్నారు. కాగా కొంతమంది వ్యక్తులు, గ్రామస్తులు కానీ వ్యక్తులు ఈ ఆలయం పై దుష్ప్రచారం చేయడం వలన ఊరికి, ఆలయానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ఇదే పునరావృతం అయితే గ్రామస్తులుగా సహించేది లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ శంకర్ నాయక్, గుంపిడి నాగేశ్వరరావు, భూక్య మాన్ సింగ్, లకావత్ గోపీనాథ్, పొడుగు రమేష్, ఉండం కుమార్, రాందాస్, రమేష్, హత్తి రామ్ గ్రామస్తులు పాల్గొన్నారు. కోట మైసమ్మ ఆలయం నిర్వహణపై వస్తున్న ఆరోపణలపైఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పట్టాభి రామారావు మాట్లాడుతూగత కొద్ది రోజులుగా కొంతమంది వ్యక్తులు వ్యక్తిగత ద్వేషము స్వలాభఅపేక్ష తో ప్రచారం చేస్తున్న నిరాధార ఆరోపణలు అసత్యాలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రతిష్టను దృష్టిలో పెట్టుకొని తాను కూడా సంబంధిత ఉన్నత అధికారులతో పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలని తద్వారా ఆలయ ప్రతిష్ట భక్తుల విశ్వాసాలను దెబ్బతినకుండా చూడవలెనని కోరుతున్నట్లు తెలిపారు.

# మసీద్ సదర్ రసూల్ ను అభినందించిన ఎమ్మెల్యే మట్టా.



సత్తుపల్లి అక్టోబర్27 ప్రజా జ్యోతి.: సత్తుపల్లి పట్టణానికి చెందిన, 18 వ వార్డు కౌన్సిలర్ గ్రాండ్ ఫర్నిచర్ అధినేత అయిన గ్రాండ్ మౌలాలి తమ్ముడు రసూల్ ఇటీవల జరిగిన మసీదు ఎన్నికలలో ఘన విజయం సాధించి అధ్యక్ష పదవి పొందినారు. ఆదివారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సదర్ నాయబ్ రసూల్, జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన కమల్ పాషా లు గెలుపొందిన సందర్భంగా ఆమెను కలిశారు. ఈ సందర్భంగా ఆమె అభినందనలు తెలియజేసి, ముస్లింలకు మరింత దగ్గరగా ఉండి,మంచి సేవలు అందించాలని, మసీదుల అభివృద్ధిలో ముం దుండాలని, అందర్నీ ఏకతాటిపై తీసుకురావాలని, సమస్యలేని సత్తు పల్లిగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ,రఫీ ,మట్టా చెన్నారావు,గాదే చెన్నా రావు, మానుకోట ప్రసాద్,యూనిస్,వంగరి రాకేష్ ,మణి, గణేష్, అజయ్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాథపల్లిలో ఘనంగా సంస్కృతి దీక్ష యజ్ఞం.




## గర్వాపసిద్వారా పలు కుటుంబాల చేరిక.

## భగవద్గీత పుస్తకం,పట్టు వస్త్రాలు అందజేత.

కారేపల్లి,అక్టోబర్ 27, ప్రజా జ్యోతి.:సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార్ విభాగ్ ఆధ్వర్యంలో సంస్కృతి దీక్షా యజ్ఞ కార్యక్రమం ఆదివారం నిర్వహిం చారు.ఈ గర్వాపసి కార్యక్రమంలో అన్య మతాలను వీడి హిందూ ధర్మంలోనికి 9 కుటుంబాలు 53 మంది హిందూ బంధువులు హిందుత్వంలోకి సనాతన ధర్మంలోనికి పండిత పురోహితుల వేదమం త్రాల సాక్షిగా హిందూ ధర్మాన్ని స్వీకరించడం జరిగింది.వీరికి భగవద్గీత పుస్తకము,పట్టు వస్త్రమును ముఖ్య అతిథులైన శ్రీ బనారస్ గురూజీ,శ్రీ జగదాంబ త్రిశక్తి పీఠము భాగ్యనగరము హైదరాబాద్,విశ్వ ధర్మ పరిరక్షణ వేదిక తెలంగాణ కోశాధ్యక్షులు,విశ్వహిందూ పరిషత్ ధర్మాచా ర్యులు, మహంకాళి విభాగ్ శ్రీ హంపి శంకరాచార్య పీఠం కమిటీ సభ్యులు ఉమారెడ్డి,ధర్మ ప్రసార్ ప్రాంత కోశాధ్యక్షులు,శ్రీ వెంకటేష్ జాదవ్,విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార్ తెలంగాణ ప్రాంత ప్రముఖ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమములో ధర్మప్రసార్ విభాగ్ ఖమ్మం జిల్లా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు ధర్మరక్షా ప్రముఖ జంగా వెంకటేశ్వర్లు,సింగరేణి మండల ఉపాధ్యక్షుడు దానబోయిన సమ్మయ్య,ఉపాధ్యక్షురాలు వద్దే మాధవి,కొత్తగూడెం భద్రాద్రి జిల్లా ధర్మ రక్షక్ సుజాత, లక్ష్మయ్య,బండి నాగేశ్వరరావు,ఏ.శిరీష,బేబీ రాణి, గ్రామ స్తులు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వర్గాల ప్రయోజనం కోసమే కులగణన.



బీసీ సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు నాగార్జున

పాలేరు అక్టోబర్ 27 ప్రజా జ్యోతి : పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం వెనుకబడిన వర్గాల ప్రజలు గత పోరాటల ఫలితంగానే ఆర్థిక, ఉద్యోగం, రాజకీయ అవకాశాలు కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టడం జరిగిందని బీసీ సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు పోశం నాగార్జున మరియు పాలేరు బీసీ సంఘం నాయకులు దాసరి వెంకన్న ,సాయిని వెంకన్న ,నిమ్మల శ్రీను ,అద్దంకి అప్పారావు ,బొంకూరి నాగార్జున ,నూకల హుస్సేన్ ,శీలం రామకృష్ణ తెలిపారు. ఆదివారం పాలేరు గ్రామంలో జరిగిన బీసీల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 నుండి రెండు నెలల పాటు ప్రభుత్వం నిర్వహించే కుల గణనను స్వాగతిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ అధికారులు ప్రతీ ఇంటికి వస్తారని, వారికీ మన వివరాలు, స్థితిగతులు తెలియజేయాలని సూచించారు. కుల గణన మనకు మైలు రాయి వంటిదని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కుల గణనపై బీహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విధి విధానలపై అధ్యాయనం చేసిందని అన్నారు. జనాభాలో 56 శాతంగా ఉన్న బీసీ లకు జనాభా నిష్పత్తి ప్రకారం మనకు రాజకీయంగా, ఉద్యోగం, అవకాశాలు కల్పించాలంటే మనం కులాలకు, రాజకీయాలకు అతీతంగా ఉంటూ ఐక్యమత్యంగా వ్యవహరించి, మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.త్వరలోనే అన్ని గ్రామాలలో బీసీ సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీల నిర్మాణం చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం రూరల్ మండలం, తిరుమలాయపాలెం మండలంలోని లబ్ధిదారుల కు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అందించారు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 37మంది లబ్ధిదారులకు రూ. 12,26,500 విలువ చేసే చెక్కులను, తిరుమలా యపాలెం మండలానికి చెందిన 18మంది లబ్ధిదారులకు రూ. 6,04,500విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జడల నగేష్ గౌడ్, పంతులు నాయక్, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, ప్రతాపనేని రఘు, తమ్మినేని నవీన్, చల్లా కృష్ణ తదితరులున్నారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం

**చర్యలు......రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క మల్లు**

**5 సంవత్సరాలలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు**

**ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో మహిళలకు ప్రత్యేకంగా ఎం.ఎస్.ఎం.ఈ. పార్క్ ల ఏర్పాటు**

**ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులను మహిళా సంఘాల ద్వారా సరఫరా చేసేందుకు ప్రణాళిక**

**మహిళాభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలువనున్న తెలంగాణ**

**మహిళల ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి రూ. 400 కోట్లు చెల్లిస్తున్న ప్రజా ప్రభుత్వం**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ బస్ స్టాప్ షెల్టర్, స్త్రీ టి స్టాల్, లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజనశాల, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించిన డిప్యూటీ సీఎం**









**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ పై తాము నిలదొక్కుకోవడమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన బస్ స్టాప్ షెల్టర్, స్త్రీ టి స్టాల్, కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజనశాల, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభించారు.ఇందిరా మహిళా సంఘాల సభ్యులతో ఉప ముఖ్యమంత్రి ముచ్చటించారు. మహిళా సంఘాలకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలు, వడ్డీ లేని రుణాలతో ఎటువంటి వ్యాపారాలు చేస్తున్నారు, లాభసాటిగా నడపడానికి తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,లిగత ప్రభుత్వ హయాంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు బంద్ చేశారని, ఇందిరమ్మ రాజ్యం రాగానే మహిళలకు మరో సారి వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పున: ప్రారంభించామని అన్నారు. వడ్డీ లేని రుణాలపై మహిళా సంఘాలకు సమాచారం అందించాలని, వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుందని, మహిళా సంఘాల దగ్గర వసూలు చేయడానికి వీలు లేదని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.గతంలో మాదిరిగా మహిళా సంఘాలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.స్వయం మహిళా సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దీనివల్ల మహిళలు కొంత ఆదాయం సంపాదించాలని ప్రజా ప్రభుత్వం అన్నారు.ప్రతి నెలా 400 కోట్ల రూపాయల ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కొరకు చెల్లిస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మహిళలచే ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇండ్లలో వినియోగించే గ్యాస్ సిలిండర్ కు సబ్సిడీ పై 500 రూపాయలకే సరఫరా చేస్తున్నామని అన్నారు.మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం బాగు పడుతుందని ప్రభుత్వం భావించి వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టిందని అన్నారు. మహిళలకు అందించే రుణాలతో వ్యాపార యూనిట్లను ఏర్పాటు చేయడం వల్ల మంచి లాభాలు వస్తాయని అన్నారు. జుజ్జుల్ రావుపేట కు చెందిన రాణి, తన వ్యవసాయ క్షేత్రంలో చేపలు, రొయ్యల చెరువు, పాడి, నాటుకోళ్ల ఫారం, గొర్రెల పెంపకం, కూరగాయలు, సేంద్రీయ వరి సాగులు చేపట్టి, నెలకు 2 లక్షల పైగా కలెక్టర్ కంటే ఎక్కువ ఆదాయం వస్తుందని, ఇంకో 4 గురిని పనిలో పెట్టుకొని, ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు.ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు 20 వేల కోట్ల పైగా వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇప్పించడం జరుగుతుందని, రాబోయే 5 సంవత్సరాల్లో లక్ష కోట్లు అందిస్తామని దీనికి పూర్తి స్థాయిలో ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందని అన్నారు. మహిళలు తీసుకున్న రుణాలతో పెట్టుబడులు పెట్టి వ్యాపారాలు చేయాలని, దీనికోసం అవసరమైన శిక్షణ, తోడ్పాటును కూడా ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు.ప్రతి శాసనసభ నియోజకవర్గ పరిధిలో మహిళలకు ప్రత్యేకంగా చిన్న, చిన్న పరిశ్రమలు ఏర్పాటుకు ఎం.ఎస్.ఎం.ఈ. పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, స్థలాల ఎంపిక జరుగుతుందని, అక్కడ రోడ్లు, కరెంట్, డ్రైన్ మొదలగు మౌళిక సదుపాయాలు ప్రభుత్వమే కల్పిస్తుందని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే పరికరాలకు మార్కెట్ కూడా ప్రభుత్వమే కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.మహిళల నుంచి ప్రతిపాదనలు వస్తే మరో ఐదు వేల కోట్ల రుణాలు వడ్డీ లేకుండా అందించాలని ప్రభుత్వం బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేసిందని, ఈ అవకాశాలను మహిళలు అందిపుచ్చుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ప్ సిబ్బంది ప్రభుత్వ లక్ష్యాలను అర్థం చేసుకొని గ్రామస్థాయి వరకు తీసుకొని వెళ్లి ప్రతి గ్రూపు సభ్యులకు అర్థమయ్యేలా వివరించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు.దేశానికి ఆదర్శంగా తెలంగాణ మహిళల అభివృద్ధి ఉండాలని అన్నారు. ఉచిత బస్సు

నిర్ణయాలు తీసుకున్నదని అన్నారు. మహిళలను మహాలక్ష్మి గా కొలుస్తామని, స్త్రీలను గౌరవించుకునే విధంగా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 48 గంటల్లో ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, టికెట్ ఖర్చులను ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తుందని

ప్రయాణం ద్వారా ఆర్టీసీ కు లాభాలు వస్తున్నాయని, కొత్త బస్సులు అవసరం అవుతున్నాయని, మహిళా సంఘాల సభ్యుల గ్రూప్ ల ద్వారా బస్సులు కొనుగోలు చేసి, కొనుగోలుకు ప్రభుత్వమే రుణాలు అందజేసి, అట్టి బస్సులు ఆర్టీసీకు అద్దెకు ఇచ్చే ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు వివరించారు.భవిష్యత్తులో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో కూడా మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తామని అన్నారు. మధిరలో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వానికి ఎక్కడ ఏ అవకాశం వచ్చినా మహిళలకు ఆదాయం సమకూర్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో వ్యవసాయ ఆధారితం అధికంగా ఉంటారని, మన దగ్గర పండే పంటలకు అనుగుణంగా చిన్న, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు కూడా ప్రణాళికలు తయారు చేస్తున్నామని, ఇందులో కూడా మహిళలను భాగస్వామ్యం చేయనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో మహిళా సంఘాల సభ్యులచే మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దీని వల్ల 14 మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. మన జిల్లాలో స్త్రీ టీ స్టాళ్లను బస్టాండ్, రైల్వే స్టేషన్ మొదలగు జనసంచారం గల ప్రదేశాలలో ఏర్పాటు చేశామని అన్నారు.కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని మాట్లాడుతూ, ప్రభుత్వ తోడ్పాటుతో మహిళా సంఘాలు బలపడి, ఆర్థిక పరిపుష్టిని సాధిస్తాయన్నారు. జుజ్జుల్ రావుపేటకు చెందిన రాణి, తమకు చెందిన భూమిలో 6 లక్షల రుణం తీసుకొని, చేపల, రొయ్యల చెరువు, పాడి, గొర్రెల పెంపకం, సేంద్రీయ వరి, కూరగాయల సాగు, నాటు కోళ్ళ పెంపకం తదితరాలు చేపట్టి, నెలకు సుమారు 2 లక్షలు సంపాదిస్తున్నట్లు, మరో 4 గురికి పని చూపి, ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారమే లక్ష్యంగా మోకుదెబ్బ పనిచేయాలి.

## సుంకర శ్రీను.

కారేపల్లి, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి : సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో ఆదివారంతాళ్లూరి చంద్రయ్యా గౌడ్, కోయిలశ్రీను అధ్యక్షతన గంగమ్మ గుడి ఫంక్షన్ హాల్ నందు గౌడజనహక్కుల పోరాట సమితి, మోకు దెబ్బ మండల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీను మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన మార్గంలో బహుజన రాజ్యం సాధించుకునే లక్ష్యంగా మన గౌడ జనులు పనిచేయాలని, ఆప్కారి పై సర్వ హక్కులు గౌడలకే ఇవ్వాలంటూ మేమెంతో మా వాటా తేల్చాలంటూ గౌడ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తుందని, బహుజన కులాలను సమీకరించి బహుజన రాజ్యం సాధించుకునే లక్ష్యంగా మోకు దెబ్బ పనిచేస్తుందని అన్నారు. బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు పోడకంటి రాంబాబు మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా ఖమ్మం గడ్డమీదదళిత బహుజన జాతులు ఆత్మగౌరవం లేకుండా బతుకుతున్నాయని వందల పార్టీలు ఈ దేశంలో పుట్టిన వందల సంవత్సరాల నుంచి బహుజనులు అగ్రకుల జండాలు మోసిన బహుజనుల బతుకులు మారట్లేదని, అందుకనే అగ్రకుల పార్టీలను వీడి బహుజన రాజ్యం సాధించడమే మోకు దెబ్బ ప్రధాన లక్ష్యంగా ఉండాలని వారు కోరారు. గౌడ సంఘాల రాష్ట్ర జేఏసీ చైర్మన్ అమరగాని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ మన హక్కులు సాధించుకు నేంతవరకు పట్టుకున్న మోకు దెబ్బ జెండాను విడకూడదని కల్లుగీత వృత్తిని పరిశ్రమగా గుర్తించి గీత కార్పొరేషన్కు 5 వేల కోట్ల రూపాయలు కేటాయించాలి. ఎలాంటి షరతులు లేకుండా కల్లుగీత కార్మికులకు సబ్సిడిపై రుణాలు ఇవ్వాలి. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న కల్లుగీత కార్మికుల ను ఎస్.టి. లుగా గుర్తించి రెనీవల్ చేయాలని జి.వో. ఉన్నప్పటికీ చేయకపోవటాన్ని ఖండిస్తు తక్షణమే రెనివల్ చేయాలని డిమాండ్



చేస్తున్నాం. 560 జి.వో.ను అమలుపరుస్తూ ప్రతి సొసైటీకి 5 యకరాల భూమిని పంపిణీ చేయాలి. గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులను నిషేదించాలి. గీత కార్మిక ప్రమాద భీమాను బేషరతుగా రైతు భీమాలాగా పది లక్షల రూపాయలకు పెంచి ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలి. ఆయా పార్టీలో పనిచేస్తున్న గౌడ కులస్తులందరూ పార్టీలకు అతీతంగా జాతి కోసం పనిచేయాలని అన్నారు. మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరావు మాట్లాడుతూ. ఖమ్మం జిల్లాలో అతిపెద్ద కులంమన గౌడ జాతి ఎందుకు రాజ్యాధికారానికి దూరమయ్యాము అర్థం చేసుకొని ఇకనైనా ఈ ఖమ్మం జిల్లా అని బహుజన కులాలతో కలిసిమన రాజ్యాన్ని స్థాపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగన్న ,బోయిన లక్ష్మణ్, ధారా వెంకయ్య, తాళ్ల శ్రీను గౌడ్ ,గడ్డమీది రామారావు గౌడ్, రమేష్ గౌడ్, పాసిని నాగేశ్వరరావు గౌడ్, తాళ్లూరు చంద్రకళ, పానుగంటి లక్ష్మి, పొలగాని శ్రీనివాస్ రావు, చీమలదారి సత్య గౌడ్, మామిళ్ళ శ్రీనివాస్ గౌడ్, కాశగాని రామారావు గౌడ్, పబ్బుల శేషయ్య గౌడ్, పాణిగంటి సత్తి గౌడ్, జలగం వెంకన్న గౌడ్, తాళ్లూరి కోటయ్య గౌడ్, కాశ గాని ఉపేంద్ర గౌడ్, గాదే సుబ్బయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఎల్పీజీ డిస్టిబ్యూటర్స్ అసోసియేషన్ మీట్ కు ముఖ్య అతిథిగా హాజరు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటూనే సమాజ సేవ కూడా చేస్తే బాగుంటుందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.తెలంగాణ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం,సదస్సు నగరంలోని గాయత్రి ఫంక్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.లిరాష్ట్రంలో సుమారు కోటి ఇరవై లక్షల వంట గ్యాస్ వినియోగదారులు ఉన్నారని,వరదలు వంటి విపత్తులు సంభవించి నప్పుడు,ఆపదలో చిక్కుకున్న




సందర్భాలలో సాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు.కేవలం సంపాదనపైనే దృష్టి పెట్టకుండా అనుకోని విపత్తులు చోటు చేసుకున్నప్పుడు వెంటనే స్పందించి సహాయక చర్యల్లో పాల్గొనడం వల్ల అత్మ సంతృప్తి కూడా లభిస్తుంద౯న్నారు.డిస్ట్రిబ్యూటర్స్ సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని,సంబంధిత కేంద్ర మంత్రితో రెండు మూడు సందర్భాలలో సమావేశం కూడా ఏర్పాటు చేయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.ప్రతి ఏటా డీలర్ షిప్ లైసెన్స్ రెన్యువల్ చేయించుకోవలసిన అవసరం లేకుండా గత ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన మేలును మర్చిపోకూడదన్నారు.వంట గ్యాస్ కారణంగా ప్రమాదాలు చోటు చేసుకోకుండా సురక్షా పైపులను డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా అందజేయాల్సిన అవసరం ఉందని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఇందుకు కేవలం 50 లేదా 60కోట్లు రూపాయలు మాత్రమే అవుతాయని,ఇది రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద భారం కూడా కాదని సదస్సుకు హాజరైన ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రను అసోసియేషన్ అధ్యక్షుడు కల్లూరి జగన్మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు,చరణ్, శ్రీకాంత్ తదితరులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు.సదస్సులో మరికల్ పోత సుధీర్ కుమార్, నాగసాయి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ఎంపీ రవిచంద్ర సందర్శించారు.

# నవ వధువును ఆశీర్వదించిన మట్టా దయానంద్.




సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 27:(ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో ఎద్దు మాధవరావు, ఎమెలియ దంపతుల కుమార్తె కావ్య వివాహ ప్రధాన కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై వధువును ఆశీర్వదించారు. అభిమాన నాయకుడు తమ గృహంలో వేడుకకు హాజరైనందుకు ఎద్దు మాధవరావు కుటుంబ సభ్యులు హర్షణ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరుకుళ్ళ అప్పారావు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయండి.



సత్తుపల్లి అక్టోబర్27 ప్రజా జ్యోతి. : నేడు ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలని,కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయం నుండి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నియోజకవర్గంలో సోమవారం పర్యటించనున్నారు. ముందుగా పెనుబల్లి మండలం లంక సాగర్ చెరువులో ఉదయం 9:30 నిమిషాలకు ఉచిత చేప పిల్లలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అదేవిధంగా కల్లూరు మండలంలో 10: 30 నిమిషాలకు పెద్ద చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం కలదు. అదే మండలంలో 11: 30 నిమిషాలకు పుల్లయ్య బంజరు గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనం ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం తల్లాడ మండలంలో మధ్యాహ్నం 01:00 గంటకు కొత్తగూడెం రోడ్ లో గల కాటన్ జిన్నింగ్ మిల్, సిసిఐ కేంద్రం పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తారు. కావున ఈ కార్యక్రమానికి ఆయా మండల కార్యకర్తలు, నాయకులు ,మహిళలు, ఎన్.ఎస్.యు.ఐ యూత్ సభ్యులు,మత్స్యకారులు, రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## మల్లు నందినిని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు.




కారేపల్లి, అక్టోబర్ 27 ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందినిని సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం వైరాలో ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి, హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి టోనీ, యువజన కాంగ్రెస్ నాయకులు ధారావత్ వినోద్ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి. హనీఫ్, షేక్ షఫీ, మజీద్ పాషా, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



విక్రమాచార్యులు,అనిల్ శర్మ చే ఆదివారం విగ్రహ ప్రతిష్ట.

– విగ్రహ దాత బాలకృష్ణ, ప్రత్యూష



కల్లూరు అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి) : మండల శివారులో కొలువు దీరివున్న పెద్ద చెరువు కట్ట శివ ఆంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ఆదివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం దిగ్వయంగా జరిగినది. విగ్రహ దాతలు పొట్రూ కృష్ణయ్య,సూరమ్మ కుమారుడు బాలకృష్ణ, ప్రత్యూష వారి కుటుంబ సభ్యులు కలిసి కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.అనంతరం దుర్గా మల్లేశ్వర స్వామి శాంతి కళ్యాణం జరిగినది. పూజా హెూమాది అభిషేక అర్చనాది కార్యక్రమములు మహా వైభవముగా జరిగినవి.ఈ కార్యక్రమాలన్ని వేద పండితులతో నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి, కోలాటాలు తిలకించటం మాకు వరంగా ఉందని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.ఇలాంటి మహత్తరమైన కార్యక్రమం కల్లూరులో జరగటం మా అదృష్టమని ఈ సందర్భంగా పలువురు తెలియజేసినారు.

# పీడితవర్గ పక్షపాతి ప్రొఫెసర్ సాయిబాబా.

### దళిత బహుజన నాయకుడు కొమ్ము ప్రసాద్ కూసుమంచిలో ఘనంగా సాయిబాబా సంస్మరణ సభ

పాలేరు అక్టోబర్ 27 ప్రజా జ్యోతి : పీడిత వర్గ పక్షపాతి ప్రొఫెసర్ సాయిబాబా అని బహుజన ముక్తి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మట్టి ప్రసాద్ అన్నారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో దళిత బహుజన నాయకుడు కొమ్ము ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సాయిబాబా సంస్మరణ కార్యక్రమానికి మట్టి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా తన జీవితం మొత్తం పేద ప్రజల సేవ కోసమే అంకితం చేశారన్నారు. గిరిజన గూడెం, కోయ, గోండు జాతుల అభ్యున్నతి కోసం ఆయన కృషి చేశారు. అలాంటి వ్యక్తిని మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న నెపంతో 2014లో అన్యాయంగా అరెస్టు చేశారన్నారు. అప్పటినుంచి సుమారుగా 9 సంవత్సరాల పైచిలుకు ఆయనను అత్యంత కఠినమైన కారాగార శిక్ష అనుభవించేలా చేశారన్నారు. కనీసం ప్రొఫెసర్ సాయిబాబా తల్లి క్యాన్సర్ తో బాధపడుతూ మృతి చెందిన అంత్యక్రియలకు కూడా వెళ్లడానికి అనుమతి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఖైదీకి పెరోల్ పై విడుదలయ్యే అవకాశం ఉన్న గాని ప్రొఫెసర్ సాయిబాబా కు ఆ అవకాశం కల్పించలేదన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం అత్యంత పాశవికంగా వ్యవహరించిన తీరుపై ఆఖరుకు ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషిగా విడుదలయ్యారు అన్నారు. తన విలువైన జీవితాన్ని జైల్లోనే గడపాల్సి వచ్చిందని అన్నారు. తాను నూటికి 90% వైకల్యంతో ఉన్నా కూడా ఎంతో కష్టపడి చదువుకొని ప్రొఫెసర్ స్థాయికి ఎదిగి ఢిల్లీ ఇంగ్లీష్ లెక్చరర్ గా పని చేశారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. అనంతరం ప్రముఖ



విద్యావేత్త కొండ వెంకన్న మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రజాస్వామిక సమాజానికి తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలు ముందుకు రావాలన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా వ్యవహారంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా తప్పు పట్టిందన్నారు. ప్రజాస్వామ్యంలో అన్యాయాన్ని ప్రశ్నించడమే నేరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. మేధావులను జైల్లో ఉంచితే దేశానికే నష్టమని అన్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ అభ్యుదయ వాది వరవరరావును సైతం జైల్లో పెట్టడం పాశవికం అన్నారు. అనంతరం జర్నలిస్టు వెంకట్, గోపి సుందర్, వడిత్య నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మొక్క వీరనాగులు మాట్లాడారు. కార్యక్రమంలో బహుజన నాయకులు ములుగురి వెంకటరత్నం, గణపారపు బాలకృష్ణ, గోపి శ్రీను , కొమ్ము నవీను తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి.

### యాక్టివిస్ట్ సొసైటీ.



కారేపల్లి, అక్టోబర్ 27, ప్రజా జ్యోతి:సమాచార హక్కు చట్టం యాక్టివిటీ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలోఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుగులోత్ భావుసింగ్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005(డ్రగ్స్ వాడకం వల్ల వచ్చే నష్టాలు, సైబర్ నేరాల పై ఎలా జాగ్రత పడాలి,అవినీతి రహిత సమాజాన్ని ఏ విధంగా చూడాలి,మహిళా రక్షణ చట్టాలపై అవగాహన,మోటార్ వెహికల్ చట్టాలపై అవగాహన,ఆర్టీఐ చట్టం పై అవగాహన మొదలగు అంశాలపై సమాజంలో ఉన్నటువంటి యువతీ యువకులు ప్రతి ఒక్క వ్యక్తికి ఈ చట్టాలపై అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరికి చట్టం గురించి తెలియజేయాలని పేర్కొన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ కార్యాలయం ముందు సమాచారం బోర్డులు కూడా నియమించాలని నియమించని ప్రభుత్వ కార్యాలయం అధికారులు కలిసి సమాచారం బోర్డులు నియమించేలా కమిటీ సభ్యులు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శివ, రాష్ట్ర ట్రెజరీ ఖాజా, రాష్ట్ర కమిటీ మెంబర్ జొన్నలగడ్డ వెంకటేష్, ఉమ్మడి ఖమ్మం జిల్లా గుగులోత్ బావుసింగ్ నాయక్, ఉపాధ్యక్షులు బానోతు నందు నాయక్, జనరల్ సెక్రెటరీ నాగరాజు, చింతకాని మండలం ప్రెసిడెంట్ అశోక్, ఖమ్మం రూరల్ అధ్యక్షులు వీరబాబు, ముదిగొండ మండల అధ్యక్షులు శ్రీరామ్, జనరల్ సెక్రెటరీ బాలరాజు, సింగరేణి మండలం అధ్యక్షులు నాగార్జున, జనరల్ సెక్రెటరీ అజయ్, వైస్ ప్రెసిడెంట్ రాంబాబు, జాయింట్ సెక్రెటరీ నగేష్, సమాచార హక్కు చట్ట యాక్టివేషన్ సొసైటీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పట్ల అవగాహన

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పరిధిలోని 16 సర్కిళ్ల వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల నివారణ పై ఎప్పటికప్పుడు జాగ్రత్తలను వివరిస్తున్నామని సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలుగుతుందని ఇవి ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం , అవగాహన లోపం వలన విద్యుత్ వినియో గదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు ఇందుకు గాను రైతులకు విద్యుత్ ప్రమాదల జాగ్రత్తలను తెలియపరచడానికి , రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి విద్యుత్ అధికారులు పొలం బాట కార్యక్రమాన్నిచేపట్టామని , ఈ కార్యక్రమం పూర్తి సత్ఫలితాలు ఇస్తుంది అన్నారు . ఇందులో భాగంగా వదులుగా ఉన్న లైన్లు , ట్రాన్స్ఫార్మర్ల గద్దెలు ,వంగిన పోల్ లను మారుస్తున్నామని చెప్పారు . సరైన ఎర్తింగ్ ఉండేటట్లు తెలియపరుస్తున్నామన్నారు ట్రాన్స్ఫార్మర్ల పైన టోల్ ఫ్రీ నంబర్1912 రాయిస్తున్నామని తెలిపారు ఈ నెల చింతకాని మండలం లచ్చగూడెంగ్రామనకిచెందినజిప్రసాద్విద్యుదాఘాతంతో మరణించి నందున అందుకు బాధ్యులైన జూనియర్ లైన్ మెన్ ను ఖ మ్మం ఎస్ఈ సస్పెండ్ చేశారని, అలాగే ఏ.ఈ పైన కూడా చర్యలు తీసుకున్నారన్నారు .ప్రతి ఒక్క ఉద్యోగి విధుల పట్ల జాగ్రత్త వ్యవహ ఎరించాలని , వినియోగదారులకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని , వారి సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు . ఒక వేళా విధుల పట్ల అశ్రద్ధ వహించినట్లు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు .నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సంస్థ ప రంగా తీవ్ర చర్యలు ఎదురుకోవాల్సి వస్తుందని ఉద్ఘాటిం చారువి నియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి నిబద్ధత్తో పనిచేస్తున్నామని అన్నారు . ఒక వేల ఎటువంటి విద్యుత్ సమస్య ఏర్పడిన 1912 కి ఫోన్ చేయండి అని పేర్కొన్నారు.విద్యుత్ ఫిర్యాదుల కొరకే 24/7 టోల్ ఫ్రీ నంబర్ 18 004250028 / 1912 అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే మీ విద్యుత్ బిల్లులో పొందు పరచ ఎబడిన సంబంధిత విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్,లైన్ మెన్ ల ఫోన్ చేసి మీ సమస్యలను పరిష్క రించుకోవచ్చని సూచించారు.

# 4 కోట్ల 74 లక్షలతో యడవల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : 4 కోట్ల 74 లక్షల రూపాయలతో యడవల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు ముదిగొండ మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.చిరుమర్రి గ్రామంలో 6 కోట్ల 75 లక్షలతో చిరుమర్రి నుండి వెంకటాపూర్ వరకు చేపట్టిన బి.టి రోడ్డు నిర్మాణ పనులకు, ముదిగొండలో ఒక కోటి రూపాయలతో ఖమ్మం కోదాడ ఆర్.అండ్ బి. నుండి రాఘవపురం వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వెంకటాపురం గ్రామంలో 3 కోట్ల 40 లక్షలతో వెంకటాపురం నుండి లక్ష్మీపురం(వై) వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, యడవల్లి గ్రామంలో యడవల్లి నుండి కట్టకూర్ వరకు 3 కోట్లతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, మాధాపురం గ్రామంలో 5 కోట్ల 80 లక్షలతో చేపట్టిన మాదాపురం నుండి యడవల్లి వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా యడవల్లి గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారం ఎప్పుడు జరిగిన ఈ గ్రామం నుంచే ప్రారంభించామని, ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో నన్ను గెలిపించారని, గత ప్రభుత్వాలు సహకరించని నేపథ్యంలో ఆశించిన అభివృద్ధి జరగలేదని, నేడు ప్రజా ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి హెూదాలో యడవల్లి గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలతో నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని అన్నారు. లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధి ద్వారా మనందరికీ సుఖ: శాంతులు కలగాలనే ఉద్దేశంతో నిధులు మంజూరు చేసామని, వీటిని వినియోగించుకుని దేవాలయాన్ని బాగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. యడవల్లి నుంచి మాదాపూర్ వరకు 8 కోట్ల రూపాయలతో బీటి రోడ్ నిర్మాణం, పాఠశాలకు 40 లక్షలు మంజూరు చేసామని అన్నారు. 13 కోట్ల అభివృద్ధి పనులు యడవల్లి గ్రామంలోనే జరుగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.ప్రతి నిమిషం చాలా విలువైందని, ఒక నిమిషం కూడా వృధా చేయకుండా ఉరుకులు, పరుగులతో ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు. దీపావళి తర్వాత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం ప్రారంభిస్తామని గ్రామాలలో పేదల వివరాలను సేకరించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడెక్కిన పోలీస్ కుటుంబాలు



**కరీంనగర్ :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు రోడ్డెక్కారు. పోలీస్ అధికారుల తీరు, ప్రభుత్వ విధానంపై మండిపడుతు ఆందోళనకు దిగారు. పోలీస్ డ్యూటీ పేరుతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. ఇంటికి రాకుండా పని చేయడం ఇదేం పోలీస్ డ్యూటీలని ఆవేదన వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు ఆందోళన కలకలం సృష్టించడంతో పోలీసులు ఆందోళనకు దిగినవారిని అదుపులోకి తీసుకుని వదిలేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో తెలంగాణ స్పెషల్ పోలీస్ 17వ బెటాలియన్ ఉంది. అందులో పని చేసే కానిస్టేబుళ్ళ భార్యలు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. 40 మంది కానిస్టేబుళ్ళ కుటుంబ సభ్యులు ఆకస్మాత్తుగా సిరిసిల్ల లోని అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. డ్యూటీ పేరిట కూలీ పనులు, చెత్త ఏరడం, మట్టి పనులు చెపిస్తున్నారని ఆరోపించారు. పోలీస్ డ్యూటీకి మా భర్తలు చేస్తున్న పనికి సంబందం లేదన్నారు. డ్యూటీ పేరుతో ఇంటికి రాకపోవడంతో కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసు ఉద్యోగం అంటే పెళ్ళి చేసుకున్నామని తీరా చూస్తే కూలీల కంటే అద్వానంగా పనిచేస్తున్నారని ఆవేధన చెందారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఒకే పోలీస్ విధానాన్ని అమలు చేస్తున్నారని ఆ విధానం ఇక్కడ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఒకే పోలీసు విధానం ఉండాలని కోరారు. న్యాయం జరిగే వరకు కదలబోమని భీష్మించారు.కానిస్టేబుళ్ళ కుటుంబ సభ్యుల ఆందోళనతో పోలీస్ అధికారులు ఆగమాగం అయ్యారు. వెంటనే ఆందోళనకారుల వద్దకు చేరుకుని సముదాయించే ప్రయత్నం చేశారు. అధికారులు ఎంత నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వినలేదు. భార్యా పిల్లలను వదిలి కానిస్టేబుళ్ళ మాదిరిగానే అధికారులు పని చేస్తున్నారా? అని ప్రశ్నించారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి?. కానీ ఇలా రోడ్డెక్కి ఆందోళన చేయడం సరైన పద్ధతి కాదని అధికారులు సూచించినప్పటికీ కానిస్టేబుల్ భార్యలు కుటుంబ సభ్యులు ససేమిరా అంటు ఆందోళన చేశారు. చివరకు చేసేది ఏమీ లేక పోలీసులు ఆందోళనకు దిగిన కానిస్టేబుళ్ల భార్యలు కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకుని బెటాలియన్ కు తరలించారు. కౌన్సిలింగ్ ఇచ్చి పంపించేశారు.ఆందోళనకు దిగిన కానిస్టేబుల్ భార్య లు తీవ్ర ఆగ్రహం, ఆవేశంతో మాట్లాడారు. పోలీస్ ఉద్యోగం అంటే పెళ్ళి చేసుకున్నామని తెలిపారు. డ్యూటీ పేరుతో కూలీ పని చేస్తారని అనుకోలేదన్నారు. నిత్యం డ్యూటీ పేరుతో బెటాలియన్ లోనే ఉండడంతో ఇంట్లో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి రాకుండా పని చేయడంతో కుటుంబ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. అందరి సమస్యలు పరిష్కరించే పోలీసులు, పోలీస్ కుటుంబాల సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వెట్టి చాకిరి చేయించడం మాని, ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచే పోలీసుల కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగడం కలకలం సృష్టించింది. కానిస్టేబుళ్ళ కుటుంబ సభ్యుల ఆందోళనతో పోలీస్ అధికారులు హైరానా కు గురయ్యారు. కుటుంబ సభ్యుల ఆరోపించిన వెట్టిచాకిరిపై ఉన్నతాధికారులు ఆరా తీశారు. అంతర్గతంగా జరిగే పనులు విషయం బహిర్గతం కావడంపై కానిస్టేబుళ్ళను సుతిమెత్తగా మందలించి ఇంకోసారి ఆందోళన దిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించినట్లు సమాచారం.